# మానవాళికి ఈ రోజొక దుర్దినం.

భవిష్యత్‌లో ఇటువంటిది మరోరోజు రాకూడదని కోరుకోవాల్సిన దినం.

నాగసాకి నగరం: అణ్వస్త్ర ప్రయోగానికి ముందు



61 సంవత్సరాల క్రితం జపాన్‌లోని హిరోషిమా, నాగసాకి నగరాలపై అమెరికా యుద్ధవిమానాలు అణుబాంబులు జారవిడిచిందీరోజునే.

అప్పుడు జరిగిన విధ్వంసాన్ని, నష్టాన్ని ఎవరు మాత్రం మర్చిపోగలరు.

యుద్ధమే కోరుకోకూడనిది. అటువంటి యుద్ధంలో చోటుచేసుకున్న ఇటువంటి మారణకాండను మాత్రం ఎవరు హర్షించగలరు?- ఒక్క ఆయుధ వ్యాపారులు తప్ప.

అణుబాంబు సృష్టించే విలయాన్ని తలచుకుంటే ఎవరికైనా వళ్ళు గగుర్పొడుస్తుంది.

ఆ బాంబు ప్రభావం వల్ల విడుదలయ్యే రేడియేషన్‌కు గురై బ్రతకడం కన్నా, ఆ బాంబువల్ల  వెంటనే మరణించడమే మేలు అన్న విషయాన్నే అటు శాస్త్రవేత్తలు, ఇటు మిలటరీ నిపుణులు అంగీకరిస్తుంటారు.

మరి ఈ బాంబు మానవాళికి అవసరమా?

అవసరంలేదనేదే అందరూ అనేది. రక్షణ కోసమే అణ్వాయుధాలను ఆశ్రయిస్తున్నామనే అందరూ చెబుతారు. మరి అణ్వాయుధాలతో చివరికి జరిగేమిటి?

వినాశనం కాదా?

మరో అణ్వస్త్ర ప్రయోగం జరగకూడదని కోరుకుంటూ,

హిరోషిమా మృతులకు నివాళిఅర్పిద్దాం!





నాగసాకి నగరం: దాడి తర్వాత

అన్నట్టు ఈ రోజు ఒక సుదినం కూడా!

ప్రపంచవ్యాప్తంగా ఫ్రెండ్ షిప్‌డే ను పాటిస్తున్నది ఈరోజే!

మన స్నేహితులను ఆప్యాయంగా పలకరించి, స్నేహబంధాన్ని పటిష్ఠం చేసుకునేందుకు ఇదొక తరుణం! ఈ రోజును మనమూ మన స్నేహితులను ఒకసారి పలకరిద్దాం!